


'ఫస్ట్' ర్యాంకు ఫ్రస్టేషన్'

కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటనలు
వచ్చే నెలలో కేంద్రబృందం రాక
'స్వచ్ఛ సర్వేక్షన్' పనులు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'స్వచ్ఛ సర్వేక్షన్ 2023' పోటీలకు నగర పాలక సంస్థ అధికారులు సన్నద్ధమవుతున్నారు. జులైలో నగరానికి కేంద్ర బృందం ఐదు రోజుల పాటు సర్వే నిర్వహించే అవకాశం ఉంది. పోటీలో మెరుగైన ర్యాంకు దక్కించుకోడానికి కమిషనర్ హరిత ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా ప్రతిరోజూ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, అధికారులతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు.

దేశంలో పరిశుభ్రతను పెంపొందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2015, అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛభారత్ మిషన్‌కు శ్రీకారం చుట్టింది. ప్రధాన పట్టణాలు, నగరాల మధ్య పరిశుభ్రత విషయంలో ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా ప్రతి ఏడాదీ స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో సర్వే నిర్వహిస్తోంది. పారిశుధ్యం మెరుగుపరచడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రజల్లో చైతన్యం పెంచేందుకు, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులను మంజూరు చేస్తోంది. పోటీలో పాల్గొనే పట్టణాలు, నగరాలు కేంద్ర గృహ పట్టణాభివృద్ధి శాఖపోర్టల్‌లో తమ ఆసక్తిని తెఇయజేయాలని. జనాభా ఆధారంగా కేటగిరీలుగా విభజించి సర్వే నిర్వహిస్తారు. స్థానిక సంస్థలు ప్రజలకు అందిస్తున్న సేవలు, ఇతర సౌకర్యాలతో పాటు చెత్త పునర్విభజన, కాలుష్య నియంత్రణకు చేస్తున్న కృషి వంటి అంశాల్లోచూపుతున్న అంకితభావం, అమలు చేస్తున్న విధానాలను గుర్తించేందుకు వీలుగా కేంద్రం కొంతమంది అధికారులను కమిటీగా నియమించి సర్వే చేయిస్తుంది. ఈ బృందాలు పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించి కేంద్రానికి నివేదిస్తాయి.

మొదటిర్యాంకు లక్ష్యంగా ప్రణాళికలు

స్వచ్ఛసర్వేక్షన్ -2023 ఐదు లక్షలమంది జనాబా కలిగిన తిరుపతి మొదటి ర్యాంకుకోసం ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు కమిషనర్ హరిత అధికార్లకు, సిబ్బందికి దిశనిర్ధేశం చేశారు. స్వచ్ఛసర్వేక్షన్‌లో తిరుపతి 2015లో 9వర్యాంకు, 2016 8ర్యాంకు 2017 6ర్యాంకు 2018లో 9ర్యాంకు, 2019లో 8ర్యాంకు, 2022లో ప్రెసిండెంట్ అవార్డుతో పాటు పలు అవార్డులను రాష్టపతి చేతులుమీదుగా తీసుకోవడం జరిగింది.



ఇండోర్‌లో పారిశుధ్య సిబ్బంది పరిశీలన

9500 మార్కులకు పోటీ

ఈఏడాది స్వచ్ఛసర్వేక్షన్ పోటీని మూడు విభాగాలుగా విభజిచారు. గరిష్టంగా 9,500మార్కులు నిర్ణయించారు. ఇందులో 4,525 మార్కులు ప్రజలకు అందించే సేవలకు కేటాయించారు. చెత్తసేకరణ, వీదులు, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడం, యూజిడి నిర్వహణలో లోపాలు సరిచేసుకోవడం, రోడ్లపై పోగైన చైతను ఎప్పటికప్పుడు తరలించడం, డంపర్‌బిన్లను పరిశుభ్రంగా ఉంచడం, సకాలంలో ఖాళీచేయడం, పక్కాగా వీధిలైట్లు నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణలో కఠినంగా వ్యవహరించడ, దుకాణాలు, వాణిజ్యసముదాయాల నుంచి చెత్తనుసేకరించడంలో పనితీరు ఆధారంగా మార్కులు దక్కుతాయి. చెత్త నుంచి విద్యుత్, ఎరువులు తయారి, యార్డులో పేరుకుపోయిన లెగసీవేస్ట్‌ను బయోమైనింగ్ ద్వారా ఎరువులు ,ఇతర వస్తువుల తయారికి ఉపయోగపడే ముడిసరుకుగా మార్చడం, మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగం, బహిరంగ మల,మూత్ర విసర్జన నియంత్రణకు తీసుకున్న చర్యలపై 2,500మార్కులు కేటాయిస్తారు. ఇంకా తిరుపతి వాసులు తమ అభిప్రాయాన్ని చెప్పడంతో పాటు సమస్యలను ఆన్‌లైన్‌లో పిర్యాదులోస్తే ,ఎంతసేపటిలో పరిష్కరించరనేదానికి 2,475 మార్కులు కేటాయిస్తారు.

మొదటిస్థానమే ధ్యేయం : కమిషనర్ హరిత

స్వచ్ఛసర్వేక్షన్-2023 మొదటి ర్యాంకుసాధించడానికి కృషి చేస్తున్నాం. ఇప్పటికే గార్బేజ్ ఫ్రీనగరంగా కేటగిరిలో మంచి ర్యాంకు వచ్చింది. వాటర్‌ప్లస్‌లోనూ సర్టిఫికెట్ పొందాం. ప్రెసిండెంట్ అవార్డును అందుకున్నాం. తిరుపతి నివాసయోగ్యంలో దేశంలో నాల్గవర్యాంకు సాధించాం. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చేలా స్వచ్ఛతయాప్‌ను డౌన్‌లోడ్ చేయించి ,ఫిర్యాదులు చేసేలా అన్ని డివిజన్ల అధికార్లు, సిబ్బందికి ఆదేశాలు జారీచేశాం. ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్ట్రాగామ్‌లలో వచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికార్ల దృష్టికి తీసుకెళ్లడం, సమస్య పరిష్కరంకాగనే ఫిర్యాదుదారునికి తెలియజేసేలా సిబ్బందికి బాధ్యతలు అప్పగించాం. స్వచ్ఛసర్వేక్షన్‌లో మొదటిర్యాంకు కోసం ప్రజల సహకారం, భాగాస్వామ్యం కోరుతున్నాం. ఇండోర్‌లో గత కొన్ని సంవత్సరాలు మొదటి ర్యాంకు రావడం కాకుండ అక్కడే ఎలా పారిశుద్ధ్యం పనులు మెరుగుపర్చరో చూడడానికి తిరుపతి నుంచి అధికార్ల బృందం అధ్యాయనికి పంపడం జరిగింది.

పోలవరం నిర్వాసితులకు అండగా...



వెంకటగిరిలో...

విరాళాలిచ్చి ఆదుకోండి..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/ సత్యవేడు / వెంకటగిరి

పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం, పునరావాసం కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తలపెట్టిన 'పోలవరం పోరుకేక'కు ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలిచ్చి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. వెంకటగిరిలో ఇల్లిల్లు, షాపు షాపుకూ తిరిగి విరాళాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వడ్డిపల్లి చెంగయ్య పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తిలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య నేతృత్వంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పూర్తి స్థాయి న్యాయం చేసేందుకు ఎండనక, వానను లెక్క చేయక ఏజెన్సీ, తండాల్లో శ్రీనివాసరావు పర్యటిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మనమంతా ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు. పాదయాత్రకు మద్దతుగా మనవంతు ఆర్థిక సాయం అందించి పేదల పక్షాన నిలబడదామని పిలుపునిచ్చారు. గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, వెంకటేష్, వెలివేంద్రం, భారతి తదితరులు పాల్గొన్నారు. సత్యవేడులో మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రాము, శేఖర్, తిరుమలై, మునస్వామి, రామచంద్రయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు



సత్యవేడులో..

వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

అటవీశాఖ పిసిసిఎఫ్ మధుసూదన్‌రెడ్డి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)


తిరుమల నడక మార్గంలో బాలుడుపై చిరుత దాడి ఘటనలో అటవీశాఖ అప్రమత్తమై 24 గంటల లోపు చిరుతను బంధించి శేషాచలంలోని చామల రేంజి అటవీ ప్రాంతంలో విడిచి పెట్టడం జరిగిందని, వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ అఫ్ ఫారెస్ట్(పీసీసీఎఫ్) మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం తిరుపతి -కరకంబాడి మార్గంలోని ఎర్రచందనం కేంద్ర గోదాముల ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర అభయారణ్య ప్రాంత ప్రజలు, తిరుమలకు వెళ్లే భక్తులు గుంపులుగా వెళుతూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుమలకు కాలినడకన వెళ్లే భక్తులు మెట్ల మార్గంలో ఎటువంటి తినుబండారాలను విడిచిపెట్టరాదన్నారు. దీనివలన ఆ చిరుబండారాలను తినడానికి చిన్నపాటి జంతువులు వస్తాయని, వాటికోసం చిరుతలు వచ్చే అవకాశం ఉందన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల నుండి రహదారుల పైకి ఏనుగులు వచ్చి మతి చెందుతున్నాయని, వన్యప్రాణులను కాపాడడంలో భాగంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావడం జరిగిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో ఎక్కడైతే వన్యప్రాణులు రోడ్డు మార్గాలపై నుండి అవతలి ప్రాంతాలకు వెళ్తాయో అటువంటి ప్రాంతాలను గుర్తించి అక్కడ పెద్ద కల్వర్టులను నిర్మించి వాటి గుండా జంతువులు వెళ్లడానికి వీలు ఉండేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. వాస్తవానికి 1980 తర్వాత అడవి జంతువుల జాడలు శేషాచలంలో ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. కర్ణాటక, తమిళనాడు తరహాలో ఆంధ్రప్రదేశ్ లో వాడిన రైలు పట్టాలను ఉపయోగించి అటవీ సరిహద్దు ప్రాంతాల్లో సమీప గ్రామాల్లోకి ఏనుగులు రాకుండా గేట్లను నిర్మించడానికి ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఎర్రచందనం ఈ-ఆక్షన్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ఈ-ఆక్షన్ లో 310 టన్నులకు 172 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల అభివద్ధి కోసం ఇటీవలే మూడు కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ మాట్లాడుతూ దశ తీర్థ ప్యాకేజీపై ఇప్పటికే టిటిడి అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. మొదటగా తిరుమలలోని పాత పాపవినాశనం తీర్థంను అభివద్ధి చేసి సెప్టెంబర్ 7న ప్రారంభించనున్నామన్నారు.

ఈ దశ తీర్థ ప్యాకేజ్ కు పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించి క్షేమంగా తిరిగి వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. తిరుమల పాప వినాశనం వద్ద పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరిచి, అభివద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అలానే పాపవినాశనంలో ఉండేవారిని సాయంత్రం 6 తర్వాత అక్కడ నుండి వెనక్కు రప్పించి తిరిగి ఉదయం వెళ్లేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిసిఎఫ్ నాగేశ్వరరావు, ఎర్రచందనం గోదాము ఇన్ ఛార్జి డిఎఫ్ఓ శివకుమార్, అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు.

అధునాతన గుండె వైద్యం..

'వెంకటరమణ'కే సాధ్యం..!

ప్రజాశక్తి-తిరుపతి సిటి



గుండె జబ్బులకు 'వెంకటరమణ హార్ట్ అండ్ గైనకాలజీ' సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందిస్తున్నట్లు ఆ ఆసుపత్రి అధినేతలు డాక్టరు సి.వెంకటరమణ, డాక్టరు నిరుపమా తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఆ ఆసుపత్రి ఆవరణంలో వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ గుండె మానవ శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం సరఫరా చేస్తుందన్నారు. కణాలన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్, ఇతర పోషకాలను అందిస్తుందని తెలిపారు. విరామం లేకుండా తన సేవలను గుండె అందిస్తుందన్నారు. ఈ క్రమంలో గుండె పలుమార్లు తీవ్ర ఒత్తిడికి గురవుతుందన్నారు. గుండె కవటాలు, గుండెలోని కరెంటు వ్యవస్థ, పెరికార్నియం (గుండెపై ఉండే పొర), కరోనరీ రక్తనాళాలు (గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాలు) వంటి వాటిలో ఇబ్బందులు ఉంటాయన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్నే గుండెపోటుగా చెబుతారు. గుండెకు సంపూర్ణ వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు తీసుకుంటే ఆర్యోగంగా ఉండోచ్చన్నారు.

గుండెపోటు లక్షణాలు...

ఛాతి మధ్య భాగంలో అసౌకర్యంతో కూడిన ఒత్తిడి, బరువుగా ఉన్నట్లు గాను, వెలిపెట్టినట్లు నొప్పి ఉండవచ్చు. ఇది కొన్ని నిమిషాలు పాటుగా ఉంటుంది. వీపునొప్పి, కడుపుపై బాగంలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు వస్తాయన్నారు. తలలో చెమటలు పట్టడం వంటి లక్షణాలు గుండె పోటుకు దారితీస్తాయి. ఈ లక్షణాలున్న వారు వెంటనే దగ్గరలోని కార్డియాక్ హాస్పిటల్‌లో చూపించుకోవలన్నారు. రక్తంలో కొలస్ట్రాల్ శాతాన్ని తగ్గించుకోవడం, ఉదయం, సాయంత్రం నడక చేయాలన్నారు.

ప్రైమరీ యాంజియోప్లాస్టీ ప్రొసీజర్ ద్వారా...

గుండె సంబంధిత వైద్యం అందించడంలో గత 25 సంవత్సరాలు అనుభవం కల్గిన ఇంటర్నేషనల్ కార్డియాలజీస్టు డాక్టరు వెంకటరమణ వేలాది మందికి యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టైస్, వాల్వ్యూలో ప్లాస్టైస్ వంటి వైద్య పద్ధతుల ద్వారా చాలా మంది రోగుల ప్రాణాలను కాపాడారు. ప్రైమరీ యాంజియోప్లాసీ అనేది గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు పోకుండా అనుసరించే నూతన విదానం. ఇది వెంటకరమణ హార్ట్ అండ్ మెటర్నిటీ హాస్పిటల్‌లో ఉంది. 6 గంటలోపు గుండెపోటుకు గురైన వ్యక్తికి 100 శాతం గుండెలో బ్లాక్‌లను తీసేయవచ్చన్నారు. గుండె వైద్యంలో ప్రైమరీ యాంజియోప్లాస్టీ అనేది ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. తమ ఆసుపత్రిలో ప్రైమరీ ఆయంజియోప్లాస్టీ 98 శాతం విజయవంతంగా చేశామన్నారు. వెంకటరమణ హార్ట్ ఆసుపత్రిలో ఉన్న నిష్ణాత అనుభవం కల్గిన వైద్య బృందంతో రోగుల ప్రాణాలను కాపాడుటలో విజయం సాధిస్తున్నామన్నారు.



తిరుపతి నగర పరిధితో పాటు పరిసరాల ప్రాంతాల్లో వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మారుతున్న కాలాల ప్రకారం రోగాలకు ఆధునూతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, ఈ నూతనంగా వచ్చిన వైద్య సదుపాయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు ఈ వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు ద్వారా వివరిస్తున్నామన్నారు. తమ ఆసుపత్రిలో గుండెపోటు వచ్చిన వారికి 24 గంటల లోపు ఉచితంగా స్టెంట్ అమర్చే సదుపాయం ఉందన్నారు. బైపాస్ సర్జరీ, గుండె ఆపరేషన్లు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. గుండె జబ్బులతో పాటు స్త్రీలకు సంబంధించిన గర్భశయ వ్యాధులు, ఇతరత్రా వాటికి ప్రముఖ గైనకాలజీస్టు డాక్టరు ఆర్.నిరుపమ ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్యాన్ని, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తున్నామన్నారు. ఇది గవర్నమెంట్ అప్రూవుడ్ ఫ్యామిటీ ప్లానింగ్ సెంటర్. ఇక్కడ ఎస్‌పిడిసిఎల్, గరవ్నమెంట్ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదని తెలిపారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9490109100, 9492458183 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



ప్రత్యేకతలు...

- -కార్డియాలజి, కార్డియోథొరాసిక్ సర్జరీ.
- -గైనికాలజీ అండ్ ఓబిసిటీస్.
- -జనరల్ సర్జరీ.
- -జనరల్ మెడిసిన్.
- -24 గంటలు ఎమర్జన్సీ వైద్యం.

ముందుగా లక్షణాలను గుర్తిస్తే....

'రేవంత్ న్యూరో కేర్'లో పక్షవాతానికి 'చెక్'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

పక్షవాతం లక్షణాలను త్వరగా గుర్తించగలిగితే గంటల వ్యవధిలోనే చికిత్స అందించి నయం చేయవచ్చని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టరు ఎం.రేవంత్‌రెడ్డి తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని రేవంత్ న్యూరో కేర్ హాస్పిటల్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పక్షవాతం అత్యవసర చికిత్స అని, పక్షవాతానికి గురైన వారు వారికొచ్చిన లక్షణాలను తెలుసుకుని వైద్యులను సంప్రదిస్తే మామూలు స్థితికి రావచ్చని తెలిపారు.

పక్షవాతానికి గల లక్షణాలు ముందుగా గుర్తించాలన్నారు. ఉన్నటుండి మాట తడబడడం, మోహం ఒంకర్లు తిరగడం, చేతులు, కాళ్లు తిమ్మిర్లు పడుతూ గతి తప్పడం. చూపు కనపడకుండా పోవడం, నడవడంలో పట్టు లేకపోవడం వంటి లక్షణాలను వెంటనే గుర్తించాలని, ఇలా గుర్తించిన లక్షణాలను మొదటి మూడు గంటల్లో వైద్యునికి చూపించాలన్నారు.

పక్షవాతానికి గురైన రోగికి వెంటనే మెదడును స్కాన్ చేసి రక్తపు గడ్డలను కరిగించే మందులను ఇవ్వడంతో రోగి సాదారణ స్థితికి చేరుకుంటారు. రేవంత్ న్యూరో కేర్ హాస్పిటల్‌లో పక్షవాతానికి మంచి ఆధునూతన వైద్యపరికరాలతో వైద్యం అందిస్తామన్నారు. సాధారణంగా మదుమేహం, రక్తపోటు, ఊబకాయం ఉన్న వారిలో పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువుగా ఉంటాయన్నారు. పక్షవాతం వంశపార్యంపరంగా వచ్చే అవకాశాలు లేకపోలేదు. మధుమేహం, రక్తపోటును అదుపులో ఉంచడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం. వ్యాయామాలు చేయడం, ఆహర నియమాలు పాటించడం వల్ల పక్షవాతాన్ని నిలువరించే అవకాశం ఉందన్నారు. పక్షవాతం వచ్చిన రోగి తిరిగి సాధారణ స్థితికి రావాలంటే వైద్యుల సూచన మేరకు ఫిజియోథెరపి వ్యాయామాలు చేసుకోవాలన్నారు. సాదారణ పరిస్థితికి వచ్చే వరకు వైద్యులు పర్యవేక్షణలో మందులు వినియోగించాలన్నారు. నాటు మందులు, పసరు మందులపై ప్రామాణిక పరీక్షలు జరగనందున శాస్త్ర సమ్మతం కాదన్నారు.



డా|| ఎమ్. రేవంత్ రెడ్డి
MD - జనరల్ మెడిసిన్.,
DM - న్యూరాలజీ (జిప్‌మర్ - పాండిచ్చేరి)
మెదడు, వెన్నుపూస మరియు నరముల వెద్యనిపుణులు



డా|| ఎస్. సుధీర
M.B.B.S.,
జనరల్ ఫిజిషియన్

ప్రత్యేకతలు...

పక్షవాతం, మూర్ఛవ్యాది, మైగ్రేన్, తలనొప్పి, మానసిక ఒత్తిడి, కండరాలు బలహీనత, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, మంటలు, నరాల జబ్బులు, నరాలు లాగుట, కళ్లు తిరుగుట, స్పృహకోల్పోవడం, మూతి ఒంకర పోవడం, మెదడు, వెన్నుపూస ఇన్‌పెక్షన్లు, చేతులు కాళ్లు వణుకుట, నిద్ర సమస్యలు, మాయస్తీనియా గ్రేవిస్, మల్టీపుల్ స్క్లిరోసిన్, మోటార్ న్యూరాన్ వ్యాధులకు ప్రత్యేక ఆధునిక చికిత్సలు రేవంత్ న్యూరో కేర్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం కల్గిన వైద్య పరికరాలతో వైద్యం అందరికి అందుబాటులో ఉన్నాయన్నారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9912806086, 0877 2226086 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

'డ్రగ్స్'కు యువత దూరంగా ఉండాలి

కలెక్టర్, ఎస్‌పి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మాదక ద్రవ్యరహిత బారతదేశ సాధనే అంతిమ లక్ష్యంగా కృషి చేయాలని యువతకు కలెక్టరు కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎస్‌ఈబీ) సంయుక్తంగా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తిరుపతిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం రోడ్డులోని జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ టౌన్ క్లబ్, బాలాజీ కాలనీ మీదుగా బాలాజీ కాలనీ కూడలిలో మానవహారం నిర్వహించి, ఎస్వీయూ ఆడిటోరియం వరకు సాగింది. డ్రగ్స్‌ను వ్యతిరేకించాలనే తదితర నినాదాలతో విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం, అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచలోనే ఏ దేశంలో లేని యువత ఒక్క మన భారత దేశంలో మాత్రమే ఉందని, అలాంటి యువత మత్తుకు బానిసై నిర్వీర్యం అయితే, మన దేశం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ యువతను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత బాగుంటేనే సమాజం బాగుంటుంది. మత్తు, మాదక ద్రావ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ నజీర్, అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, సెబ్ సూపరింటెండెంట్ స్వాతి, డీఎస్పీలు సురేంద్ర రెడ్డి, యశ్వంత్, నరసప్ప పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీలు



విద్యుత్ ఎఇకి వినతిపత్రం ఇస్తూ...

విద్యుత్ ఛార్జీల భారానికి కుదేలవుతున్న సామాన్యులు

ప్రజాశక్తి -తిరుచానూరు

కేంద్రం అదేశాలకు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుని విద్యుత్ ఛార్జిలతో ముంచేస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మండిపడ్డారు. తిరుచానూరు సబ్ స్టేషన్ వద్ద పార్టీ శ్రేణులతో కలసి ధర్నా నిర్వహించిన ఆయన మాట్లాడారు. అనేక విద్యుత్ ఛార్జిల నెపంతో సామాన్యునిపై మోయలేని భారం మోపుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అదానిలకు మేలు చేస్తూ స్మార్ట్ మీటర్లు పేరుతో 13 వేలు వసూలు చేయడం దారుణమన్నారు. భారాలను గమనిస్తున్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చేబుతారన్నారు. విద్యుత్ ఛార్జిలకే సతమతమవుతున్న రైతులు స్మార్ట్ మీటర్ల మోసానికి తీవ్రంగా బలైపోతున్నారన్నారు. అనంతరం విద్యుత్ ఛార్జిలు తగ్గించాలంటు తిరుచానూరు ఏఈ గణపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జయచంద్ర, సిపిఎం తిరుచానూరు కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి: వ్యకాసం



ప్రజాశక్తి-గూడూరు: కాంద్ర గ్రామ నివాసులైన ఎస్సి, ఎస్టీ, బీసీలకు సంబంధించిన భూములను ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 'స్పందన' కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గూడూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీర్లగునపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న బాధితులకు సంబంధించిన భూములు 2వేల సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్నాయన్నారు. అయితే ముప్పాళ్ల పెంచలరాజు, వారి బంధువులు కలిసి సదరు పొలాన్ని ఆక్రమించుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తమ పొలం తమకు ఇప్పించాలని ఆర్డీవో ఎం.కిరణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. తమకు పట్టాలివ్వాలని ఓజిలి తహశీల్దార్‌ను కోరగా మీరు సాగు చేసుకోండి, పట్టాలిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అయితే తమ భూముల పేరుతో నకిలీ పట్టాలు తయారు చేసుకుని తమ పొట్టకొట్టారని పేర్కొన్నారు. మే 8న 30 ఎకరాల నిమ్మచెట్లను జేసీబీ ద్వారా నాశనం చేశారన్నారు. నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, బి.రమేష్, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, భూపోరాట కమిటి నాయకులు బి.నారాయణ, డి.జయంతి, ఆర్.గోవిందయ్య, ఆర్.వెంక టేశ్వర్లు, వి.శ్రీనివాసులు, వి.మస్తానయ్య, ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్ని కులాలకు సేవ చేసేందుకే టిఆర్‌ఎస్‌లో చేరా: ఆర్కాట్



ప్రజాశక్తి-తిరుపతి (మంగళం) : కాపు సంక్షేమ సేన ద్వారా ఒకే కుటానికి సేవ చేసేవాడినని, అన్ని కులాలకు సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యంతో తెలంగాణాలోని సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడనై టిఆర్‌ఎస్‌లో చేరినట్లు ఆర్కాట్ కృష్ణప్రసాద్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాపు సంక్షేమ సేనకు రాజీనామా చేసి, టిఆర్‌ఎస్ నేత తోట చంద్రశేఖర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నానని తెలిపారు. భవిష్యత్‌లో 175 స్థానాల్లో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. టిఆర్‌ఎస్‌లో రాష్ట్రనేతగా తాను కొనసాగుతున్నానని చెప్పారు.

పులికాట్‌పై లోకేష్ అసత్య ప్రచారం : ఎంపి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పులికాట్ ముఖద్వారం పూడిక తీత గురించి పరుష పదజాలంతో మాట్లాడారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన హామీని విస్మరించారన్న విమర్శలను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం రాయదొరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తొలగించే కార్యక్రమానికి సంబంధించి కేంద్ర మత్స్యశాఖ అనుమతుల కోసం లేఖ రాసారని, మత్స్యశాఖ అనుమతి వచ్చిన వెంటనే ఆర్థిక శాఖ అనుమతితో రూ.128 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన భాగస్వామ్యంతో పూడిక తీత పనులు జరుగుతాయి అని తెలిపారు. నారా లోకేస్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-ఓజిలి: గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు, పేద ప్రజల ఆర్థికాభివృద్ధే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని మాచవరం సచివాలయ పరిధిలోని మాచవరం గ్రామ సర్పంచి పిండుకూరు మౌనిక రెడ్డి, ముమ్మాయిపాళెం గ్రామ సర్పంచి శంకు సుజాత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, వైసీపీ నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి, శంకు మహేంద్ర, పి.మస్తాన్ నాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కిట్ల పంపిణీ: మండలంలోని ముమ్మాయిపాళెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం



సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, గ్రామ సర్పంచ్ శంకు సుజాత, ప్రధానోపాధ్యాయులు ఎన్.సుబ్రహ్మణ్యంల చేతుల మీదగా జగనన్న విద్య కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తుకు నిరంతరం వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నాడు-నేడు నిధులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.రజనీకాంత్, చిన్న పెంచలయ్య, శంకు మహేంద్ర, బాబు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం పేరెంట్స్ కమిటీని ఛైర్మన్ పి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా కానుక, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు విద్యార్థులకు సక్రమంగా అందేలా చూస్తున్నామన్నారు. అదేవిధంగా సిబిఎస్‌ఇ సిలబస్ స్కూల్‌గా ఎన్నుకోవడం విశేషమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్ కు దీటుగా విద్యాబోధన, స్పోర్ట్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ శిక్షణ తరగతులతో మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని పేరెంట్స్ సమావేశంలో కమిటీ సభ్యుల ద్వారా తెలిపారు. ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రచయిత్రికి షైన్ సేవారత్న పురస్కారం



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: భాకరాపేటకు చెందిన రచయిత్రి దనాశి ఉషారాణికి రచనా రంగంలో ఆమె చేసిన సేవలకుగాను భాకరాపేట షైన్ ఫౌండేషన్ వారు వారి హాస్పిటల్‌లో డాక్టర్ దైవకటాక్షం సోమవారం శాలువా కప్పి సత్కరించి షైన్ సేవారత్న పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆమె పిజిటి తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూనే రచయితగా వివిధ ప్రక్రియల రూపకర్తగా చేసిన అనేక రచనలకు ఇప్పటికే ఎన్నో సంస్థలు అవార్డులు ఇచ్చి సత్కరించారు. ఈ అవార్డు వచ్చినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని రచయిత్రి తెలిపారు. పలువురు రచయితలు, సహ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆమెను అబినందించారు.

తాగునీటి గుంటను కాపాడండి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: తాగునీటి గుంటను కాపాడాలని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ రెండో వార్డు, కె.ఎం అగ్రహారం గ్రామస్తులు తిరుపతి కలెక్టర్ కార్యాలయం ఎదుట ర్యాలీ నిర్వహించి, అనంతరం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌తో షణ్ముగరెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా మా పూర్వీకుల నుంచి మా గ్రామ ప్రజానీకానికి తాగునీరు అందిస్తున్న గుంట తక్కరసు తాగు నీటి గుంటని, ఇది సుమారు ఈశ్వరపురం లెక్క దాఖలలో సర్వే నెంబర్ 230/1లో పూరా విస్తీర్ణం 2.24 సెంట్లు ఉన్న గుంట జాతీయ రహదారికి 49 సెంట్లు పోగా, మిగిలిన 1.73 సెంట్లు భూమి నేటికీ భౌతికంగా గుంట రూపంలోనే ఉందని తెలిపారు. రంగ భాష్యం నాయుడు పిత్రార్జితమని నకిలీ పత్రాలు సష్టించి కోర్టులో పిటిషన్ వేయడంతో అప్పటి తహశీల్దార్‌ని భయపెట్టి, ప్రలోభపెట్టి కోర్టుకు హాజరు కాకుండా చేయడంతో సమగ్రమైన నివేదిక అందజేయలేక ఎక్స్ పార్టీ అవడంతో రంగ భాష్యం నాయుడుకి పాస్ పుస్తకం ఇవ్వమని తీర్పు చెప్పిందన్నారు. ఎటువంటి అనుమానం రాకుండా సదరు తహశీల్దార్ ఉన్నప్పుడు పాస్ పుస్తకం దరఖాస్తు చేసుకోకుండా తర్వాత వచ్చిన తహశీల్దార్‌కు పాస్ పుస్తకానికి దరఖాస్తు చేసుకోవడం, సదరు తహశీల్దార్ తిరస్కరించడంతో తహశీల్దార్‌పై రంగ భాష్యం నాయుడు కోర్టు ధిక్కరణ కేసు వేశాడని చెప్పారు. దీంతో విధి లేని పరిస్థితిలో తహశీల్దార్ అతనికి పాస్ పుస్తకం ఇచ్చినట్లు తెలిపారు. తదనంతరం రంగ భాష్యం నాయుడు మరణించడంతో అతని వారసుడిగా అజయ్ ఆ గుంట ను ఎస్‌బిఆర్ పురం గ్రామానికి చెందిన వ్యక్తికి విక్రయించాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళినప్పుడు సదురు సబ్ రిజిస్ట్రార్ ఆ గుంటను పర్యవేక్షించి ఇది నీటి గుంట గా ఉన్నందున నేను రిజిష్టర్ చేయలేనని చెప్పడంతో సబ్ రిజిస్ట్రార్‌పై హైకోర్టులో అజయ్ పిటిషన్ వేసినట్లు, ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తుండగా ఎస్బిఆ పురం గ్రామానికి చెందిన పెద్ద రైతు రాత్రికి రాత్రే ఆ గుంట పోరంబోకని ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేయడం, ఆ పెన్సింగ్‌ను గ్రామస్తులు తీసివేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి 2 రోజుల్లోనే తాను పర్యవేక్షించి నీటి గుంటను కాపాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అగ్రహారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువ న్యాయవాదులకు ఆర్థిక సహాయం



ప్రజాశక్తి-తిరుపతిటౌన్: తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో సంబంధిత శాఖల అధికారులతో హాజరై కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేయగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులతో లబ్దిదారులతో హాజరై మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించిన జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ వారు వృత్తిలో స్థిరపడేలా ప్రభుత్వం 'వైఎస్సార్ లా నేస్తం' ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని, జూనియర్ న్యాయవాదులకు వరుసగా మూడు సంవత్సరాలపాటు ఆర్థిక సాయం ప్రతి నెలా రూ. 5000 అందచేసి వెన్ను దన్నుగా ప్రభుత్వం నిలుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజల సమస్యలను, వివిధ వర్గాల మరియు సామాజిక సమస్యలను కళ్ళారా చూసి వాటిని పరిష్కరించే దిశగా అనేక సంక్షేమ పథకాలు, వివిధ అభివద్ధి పథకాల రూపకల్పన, అమలుతో ఇచ్చిన హామీలకన్న మిన్నగా ఇంకా ఎక్కువ మేలు ప్రజలకు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా వైయస్ఆర్ లా నేస్తం పథకాన్ని గత 2019 నవంబర్ నుండి ప్రారంభించి జూనియర్ లాయర్లకు తోడుగా వరుసగా మూడు సంవత్సరాలపాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేయడం దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేయబడుతోంది అని అన్నారు. నేటి సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ లా నేస్తం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన 2,677 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు 5వేలు చొప్పున ఫిబ్రవరి 2023 నుంచి జూన్ 2023 వరకు రూ.25 వేలు చొప్పున న్యాయవాదుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నగదు జమ చేశారని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కలెక్టర్‌తో కలిసి మెగా చెక్కును లబ్ధిదారులకు అందచేశారు. కలెక్టర్, జూనియర్ న్యాయవాదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పర్యావరణ ప్రణాళిక సమగ్రంగా సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-తిరుపతిటౌన్: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని, సంబంధిత శాఖలు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ద్వారా కాలుష్యం నివారణ కొరకు, ధ్వని, వాయు తదితర కాలుష్య నివారణ కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలు తయారు చేసి జిల్లా పర్యావరణ ప్రణాళికల సిద్ధం కొరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలికి రేపు సాయంత్రం నాటికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ అధికారి, నరేంద్ర బాబుతో కలిసి జిల్లా పర్యావరణ ప్రణాళిక జిల్లా కాలుష్యనియంత్రణ ప్రణాళిక సిద్ధం చేసే అంశంపై ముఖ్యమైన 16 శాఖల జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా యేర్పాటైన అన్ని జిల్లాలకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పర్యావరణ ప్రణాళికలను సిద్ధం చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని, ఈమేరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు ఇచ్చిన నమూనా టెంప్లేట్‌లలో అవసరమైన సమాచారం ఘన వ్యర్థాల నిర్వహణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ, శబ్ద కాలుష్యం, త్రాగునీటి వనరుల కాలుష్యం, వాహన కాలుష్యం, ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ, మైనింగ్, అటవీ శాఖ కార్యకలాపాలపై నివేదికలు సిద్ధం చేసి రేపు సాయంత్రం నాటికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమాచారం ఆధారంగానే జిల్లా పర్యావరణ ప్రణాళిక తయారు అవుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. అటవీ శాఖ వారు మొక్కలు నాటడంపై పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని, పాఠశాల ఆవరణలో, ఇంటి ఆవరణలో చెరువు గట్లపైన తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటడంపై డ్వామా, హార్టికల్చర్ అధికారులతో సమన్వయంతో చేపట్టాలని, విద్యార్థి దశ నుండే పిల్లలకు మొక్కలు నాటడం, వాటి నిర్వహణ బాధ్యత తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీరు ఆర్‌డబ్ల్యుఎస్ విజయ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి సీతారామ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి ప్రకాష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ చంద్ర మౌలీశ్వర్ రెడ్డి, వివిధ పట్టణాల మున్సిపల్ కమిషనర్లు, ఈఈ జలవనరుల శాఖ, అటవీ శాఖ ప్రతినిధులు మరియు ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయాలి




ప్రజాశక్తి-క్యాంపస్: భారత విద్యార్థి ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తిరుపతిలోని సంక్షేమ హాస్టల్, ఎస్ఎంహెచ్ హాస్టల్‌లలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ సమస్యలపై పరిశీలనలో భాగంగా తిరుపతి నగరంలో అన్ని హాస్టళ్లను సర్వే చేస్తున్న సందర్భంగా అనేక సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని అన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో బాత్రూంలు ఉన్నా కొన్నిటికి తలుపులు లేవని, ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు సరిపడా గదులు లేక అవస్థలుపడుతున్నారని, అధికారుల ఫైల్స్‌కు గదులు ఉన్నాయ్ కానీ, విద్యార్థులకు లేని పరిస్థితి ఉందని వాపోయారు. బీసీ ఎస్ఎంహెచ్ హాస్టల్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్నాయి కానీ నిర్వహణ సరిగా లేక గ్రాంట్స్ రాకపోవడంతో వార్డెన్స్ అవస్థలు పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎస్టి, ఎస్ఎంహెచ్ హాస్టల్‌లో పెంకులు ఊడిపోతున్నా వెల్ఫేర్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని మండిపడ్డారు. ఇంకా అనేక హాస్టల్‌లలో మెస్ చార్జీలు గత 4 నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి క్షేత్ర స్థాయిలో హాస్టల్‌లను సందర్శించి విద్యార్థుల ఆవేదనలను విని, తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం అవుతామని వారు హెచ్చరించారు.

ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్యం మెరుగు

ప్రజాశక్తి-తిరుపతిటౌన్: నగరం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణలు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్‌కు 13, స్పందనలో 19 వినతులు వచ్చాయన్నారు. డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని, రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరగా వెంటనే పనులు చేయాలని ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులను ఆదేశించారు. తెలుగు గంగ నీరు సరైన సమయంలో సరఫరా చేయడం లేదని తెలుపగా, ప్రజలకు అందుబాటులో ఉన్న సమయంలో నీరు సక్రమంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. పలు చోట్ల రోడ్డు పక్కన చెత్త ఉంటోందని, అపార్ట్మెంట్లు వద్ద నిత్యం డ్రైనేజీ కాలువలు బ్లాక్ అవుతున్నాయని శుభ్రం చేయించాలని కోరారు. నగరం శుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని అన్నారు. కాలువల్లో, ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్నారని అందువలన డ్రైనేజీ బ్లాక్ అవుతున్నాయని అన్నారు. ప్రజలు కూడా ఆలోచించి మీ ఇంటికి వస్తున్న మా సిబ్బంది తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ గారు ప్రజలను కోరారు. అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌలీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

పేదరికం చదువుకు అడ్డుకాకూడదు



ప్రజాశక్తి-గూడూరు: ప్రతిభ గల విద్యార్థులు చదువుకునేందుకు పేదరికం అడ్డు కాకూడదని ఆర్డీవో కిరణ్ కుమార్ సోమవారం పేర్కొన్నారు. గూడూరు డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలం చేడిమాల గ్రామానికి చెందిన అక్కర పాక పవిత్ర అనే విద్యార్థిని గూడూరు రెండో పట్టణంలోని సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసి చదివి, రెండో సంవత్సరం చదువుకునేందుకు ఆ విద్యార్థిని తండ్రి ఫీజులు కట్టలేక చదువు మానేశాడు. తండ్రి మద్యానికి బానిసై, తన చదువును మానేయమంటున్నాడని, తాను చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశ ఉందని ప్రభుత్వ కళాశాలలో సీటు ఇప్పించమని ఆర్డీఓను విద్యార్థిని వేడుకుంది. స్పందించిన ఆర్డీఓ నీ చదువుకు నేను అండగా ఉంటానని సెయింట్ మేరీస్ కళాశాల ప్రిన్సిపల్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆ విద్యార్థినికి అయ్యే ఫీజులు తానే చెల్లిస్తానని భరోసా ఇచ్చి కళాశాలలో చేర్పించారు. ఉన్నత లక్ష్యంతో చదివి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని ఆ విద్యార్థినికి ఆర్డీవో సూచించారు.

ఉచిత అర్జీలు రాసే కార్యక్రమానికి శ్రీకారం: గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని సుదూర ప్రాంతాల నుంచి వారివారి సమస్యల పరిష్కారానికి స్థానిక ఆర్డీవో కార్యాలయానికి ఎంతో వ్యయప్రయాసలు పడుతూ వస్తుంటారు. ఇలాంటి సమయంలో వారి సమస్యలను అర్జీ రూపంలో వ్రాసిచ్చే క్రమంలో నిరక్షరాస్యులు అయిన అర్జీదారులు, స్థానిక అర్జీలు రాసే వారి దగ్గర అర్జీలు వ్రాయించుకోవడం, అలా వ్రాసినందుకు కొంత మొత్తం నగదు చెల్లించడం జరుగుతుంది. అయితే గతవారం అర్జీదారుల నుంచి అర్జీలు రాసే వారు అధికమొత్తంలో నగదు వసూలు చేస్తున్నారని ఆర్డీవోకి ఫిర్యాదు అండడంతో స్పందించిన ఆర్డీవో అర్జీలు రాసే వారు అధిక మొత్తంలో నగదు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్జీదారులు మోసపోకుండా ఉండేందుకు ఉచిత అర్జీలు రాసే కార్యక్రమం వచ్చే సోమవారం నుంచి మొదలుపెడతామని చెప్పిన తరుణంలో, చెప్పిన మాటని ఆర్డీవో నిలబెట్టుకుంటూ ఈ సోమవారం ఉచిత అర్జీలు రాసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

విద్యార్థి ఆశిష్‌కు భూమన తోడ్పాటు



ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : ఆరో తరగతి చదువుతున్న ఆశిష్‌కు ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తోడ్పాటు అందించారు. తిరుపతి ఓటేరు వద్ద ఉన్నత పాఠశాలలో ఇటీవలే చేరాడు. చిన్నతనంలోనే కాళ్లు చచ్చుబడినా ఈడ్చుకుంటూనే పాఠశాలకు వస్తుండేవాడు. అతని పట్టుదలను గమనించిన ఇంగ్లీష్ టీచర్ శశికళ సెల్‌ఫోన్‌లో ఫొటో తీసి తన భర్త వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రీజినల్ ఇన్‌ఛార్జి దేవనానంకు షేర్ చేశారు. ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆశిష్‌కు ట్రైసైకిల్‌ను తెప్పించి ఆదుకున్నారు.

ఇంటి స్థలాలు ఇవ్వాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలంలోని తడుకు పంచాయతీ, వివిఎస్ పురం యానాది కాలనీ వాసులు ఇంటి స్థలాలు లేక ఒకే కుటుంబంలో రెండు, మూడు కాపురాలు చేస్తూ ఇబ్బంది పడుతున్నారని, వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ బాలాజీకి నందయ్య అర్జీ సమర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఇంటి స్థలములు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వివిఎస్ పురం యానాదులు అమరావతి, బాలకష్ణ, నందిని, శివ పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం హెచ్ఐవి రోగులకు పౌష్టికాహారాన్ని డాక్టర్ జనార్ధన్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా రోటరీ సభ్యులు వి.రామిరెడ్డి వ్యవహరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు కిరణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంతకు ముందు చాలా సేవలు చేశామని తెలిపారు. ఇకమీదట ప్రతి నెలా పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు ప్రయత్నం చేస్తామని, నెలకు సరిపడా పోషకాహారం ఇచ్చిన దాత రామిరెడ్డికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ రోటేరియన్లు బి.దశరథ రామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, పి.వి.కష్ణయ్య, మల్లు విజయ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల వితరణ



ప్రజాశక్తి-రేణిగుంట: విప్పమాని పట్టడ గ్రామపంచాయతీలోని వేమాపురం సంజీవరెడ్డి కాలనీలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సోమవారం వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాయల చెరువు పార్థు కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వి లక్ష్మీపతి రెడ్డి, పాఠశాల అధ్యాపకులు, విద్యా వాలం టీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కలవగుంట భరత్ రెడ్డికి ఫేమస్ ఐకాన్ అవార్డు



ప్రజాశక్తి-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డికి ఫేమస్ ఐకాన్ అవార్డు ప్రదానం చేశారు. ఫేమస్ టీవీ ఆవిష్కరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డికి ఈ ఫేమస్ ఐకాన్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు ప్రదాతలు మాట్లాడుతూ... కలవగుంట భరత్ రెడ్డి అతి చిన్న వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు సినీ నటుడు డాక్టర్ గుండు సుదర్శన్, విశ్రాంత ఏఎస్పీ ఎం.యాదయ్య, బెల్లం మాధవి, ఏలూరి శ్రీనివాస రావు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కన్నులపండుగగా పుష్పయాగం

ప్రజాశక్తి-తిరుపతి సిటి: శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం పుష్పయాగం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసి, మరువం, దమనం, బిల్వం, పన్నీరాకు పత్రాలు కలిపి మొత్తం 3 టన్నులతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఇవో రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్ రావు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించి న్యాయం చేయాలి



ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, పాత క్లైములన్నింటికీ నిధులను విడుదల చేసి న్యాయం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం యూనియన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా 1996 లో సంక్షేమ బోర్డు చట్టం తీసుకొచ్చారని, అయితే వైసిపి హయాంలో ఏ ఒక్క సంక్షేమ పథకం కార్మికులకు అందలేదని తెలిపారు. కార్మిక కుటుంబాలకు వాడాల్సిన సంక్షేమ నిధులను ఇతర పథకాలకు మళ్లించరాదని సుప్రీంకోర్టు చెప్పినా పట్టించుకోలేదన్నారు. 1150 కోట్ల నిధులను పక్కదారి పట్టించారన్నారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.డి శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి బి.శ్రీరాములు, మునిరాజు, నారాయణస్వామి, పి.చిన్నా, దాసు పాల్గొన్నారు.

నవగురుకుల్ సంస్థ శిక్షణతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు: ఏడీ జ్యోతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 50 మంది నిరుద్యోగులకు బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న నవగురుకుల్ సంస్థ ద్వారా ఏడాది పాటు శిక్షణ ఇచ్చి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉపాధి అవకాశాలు పొందేలా సీడాప్, డిఆర్‌డిఏ ప్రయత్నాలు చేస్తున్నట్లు పథక సంచాలకులు ఏడి జ్యోతి తెలిపారు. ఈ సాఫ్ట్ వేర్ కోడింగ్ కోర్సులలో శిక్షణ తీసుకోవడానికి 10 పాసై ఉండి డిగ్రీ చదువుకున్న వారు 17 సంవత్సరాల నుండి 27 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఏడాది శిక్షణ కాలంలో నవగురుకుల్ సంస్థ వారే శిక్షణ పొందే వారికి భోజన వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తారని, ఎవరికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నవ గురుకుల్ సంస్థ వారు నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూలో ఎంపిక చేయబడిన వారే ఏడాది శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ పొందిన తరువాత 20వేల వేతనంతో సాఫ్ట్వేర్ కంపెనీలలో 100 శాతం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 91609 12690/ 9963561755 అభ్యర్థులు సంప్రదించాలని కోరారు.

1న పాఠశాలల బంద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అధిక ఫీజుల వసూళ్ళు , ఆట స్థలాలు లేకపోవడం తదితర ఎన్నో సమస్యలపై తిరుపతిలోని కార్పొరేట్ , ప్రైవేటు పాఠశాలల బంద్‌ను జూలై 1వ తేదీ శనివారం తలపెట్టినట్లు , ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హేమాద్రి , మల్లికార్జున్ , శ్రీధర్ , సురేష్ లు సోమవారం తిరుపతి ప్రెస్క్లబ్లో వెల్లడించారు. విలేకరులతో వీరు మాట్లాడుతూ బంద్‌కు తల్లిదండ్రులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సహకరించాలని కోరారు.